కారుణ్య నియామకాలకు అనుమతి : జెసి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాలోల కారుణ్య నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతించినందనీ దీనికి సంబంధించి వచ్చిన దరఖాస్తులపై అన్ని శాఖలు ప్రతిపాదనలు పంపాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చి ప్రజలు ఇచ్చిన 424 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారుణ్య నియామకాల ప్రక్రియ వేగవంతం చేసేందుకు అధికారులు సహకరించాలన్నారు. స్పందనలో సమర్పించిన అర్జీలకు సరైన సమాధానాలు ఇవ్వాలన్నారు. నిర్ణీత సమయంలోగా సమాధానాలు ఇవ్వని, నిర్లక్ష్యంతో రీ ఓపెన్ కేసులకు కారణమయ్యే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ గాయత్రి దేవి, జెడ్పీ సీఈవో భాస్కర్ రెడ్డి, ఆస్సెట్ సీఈవో కేషవనాయుడు, డీఆర్డీఏ పీడీ నరసింహారెడ్డి, ఆర్డీవో మధుసూదన్ పాల్గొన్నారు.

స్పందనలో అధికారులకు వినతిపత్రం ఇస్తున్న కెవిపిఎస్ నాయకులు

ఎస్సీ, ఎస్టీ చట్టంపై నిర్లక్ష్యం తగదు

కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఓ.నల్లప్ప

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎస్సీ, ఎస్టీ, అత్యాచార నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేయకుండా పకడ్బందీగా అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఓ.నల్లప్ప కోరారు. ఈ మేరకు సోమవారం స్పందన కార్యక్రమంలో అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఎస్సీ, ఎస్టీ చట్టంపై కెవిపిఎస్ ముద్రించిన కరపత్రాలను ఎస్సీ, ఎస్టీ గిరిజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా నల్లప్ప మాట్లాడుతూ దళిత, గిరిజనులపై దాడి జరిగిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. విచారణ సందర్భంగా ఆడియో, వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. చట్టంపై అవగాహన కోసం కరపత్రాలు, గోడ పత్రికలు, ప్రదర్శన బోర్డులు అన్ని పోలీసు స్టేషన్లు, బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలన్నారు. దాడులు జరిగిన వెంటనే సంబంధిత గ్రామాల్లో కలెక్టర్, ఎస్పీ పర్యటించి బాధితులతో వివరాలు తెలుసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలుకు గ్రామాల్లో శాంతి కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి.వెంకటేశు, రాజా, వన్నూర్, నల్లప్ప, నరసింహులు, వన్నూరప్ప, మురళి, మల్లెల ఎర్రిస్వామి, ఓబులేష్, కుమార్ పాల్గొన్నారు.

11న ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా : సిపిఎం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతపురం నగరం, రూరల్ కాలనీల్లో పేదలు నివసిస్తున్న స్థలాలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, అర్హులైన పేదలందరికీ జగనన్న ఇళుల మంజూరు చేసి ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ నగర 1వ కమిటీ కార్యదర్శి వి.రామిరెడ్డి పిలుపునిచ్చారు. నగరంలో శ్రీశ్రీ నగర్, గణేనాయక్ కాలనీ, లీలమ్మ కాలనీ, రాజీవ్ కాలనీ, నవయుగ కాలనీ, దర్గా కొట్టాలు తదితర కాలనీల్లో ఏళ్ల తరబడి పేదలు గుడిసెలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారని తెలిపారు. వారందరికీ అధికారులు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ స్థలాలు, పట్టాలు ఇచ్చి ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అనంతపురం నగరం, రూరల్ ప్రాంతాల్లో కబ్జా కోరల్లో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ డిమాండ్‌లు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు 11న ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంపుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్పందన గ్రీవెన్స్‌సెల్‌లో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన జేసి సోషల్ వెల్ఫేర్ డిడి విశ్వమోహన్‌రెడ్డిని పిలిచి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పట్టా ఇచ్చారు... స్థలం చూపలేదు..

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

'తామంతా దళితులం, అనేక సంవత్సరాలుగా మన్నీల గ్రామంలో నివసిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న కాలనీల్లో స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇస్తామని పట్టా ఇచ్చారు. ఇంత వరకు స్థలం చూపించలేదు. తక్షణమే తమకు ఇళల స్థలం చూపించండి' అంటూ రాప్తాడు మండలం మన్నీల గ్రామ దళిత కుటింబీకులు జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్‌ను స్పందనలో కలిసి విజ్ఞప్తి చేశారు. రెండు సంవత్సరాలుగా స్థలం చూపకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 63-2 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ అధికారులు స్థలం ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు పరిశీలించి స్థలాలు ఇచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్నీల గ్రామ దళితులు గోపాల్, వినోద్ కుమార్, మౌనిక, శ్రీదేవి, పుల్లన్న, యశోద నల్లప్ప పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కళాశాల ఛైర్మన్ పల్లె కృష్ణ కిషోర్

శ్రీ బాలాజి ఎంబిఎ కళాశాలలో ఫ్రెషర్స్‌డే

ప్రజాశక్తి -అనంతపురం

రుద్రంపేటలోని శ్రీబాలాజి పీజీ ఎంబిఎ కళాశాలలో జూనియర్ ఎంబిఎ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు సోమవారం ఘనంగా స్వాగతదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు ఎం.సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ఛైర్మన్ పల్లె కృష్ణ కిషోర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ 'విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యం, ఆటపాటలతో కళాశాల జీవితాన్ని ఆస్వాదించాలన్నారు. కళాశాల కోశాధికారి, డైరెక్టర్ పల్లె సింధూర మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థితికి ఎదగాలన్నారు. కళాశాలకు, తల్లిదండ్రులకు పేరుప్రతిష్టలు తీసుకురావలని సూచించారు. విద్యార్థులు చక్కని మార్గంలో పయనించి, క్రమశిక్షణతో కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని ప్రత్యేకాధికారి ఆచార్య శ్రీనివాసులురెడ్డి సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ఎంసిఎం కళాశాల ప్రిన్సిపల్ డా.మన్మథేశ్వర్ రెడ్డి, విభాగాధిపతి పవన్ కుమార్, కళాశాల సిబ్బంది సునీల్, తాయిరెడ్డి, సాయి పరిమళ, అయేషా, షాను, ఎర్రిస్వామి, విజయ్ పాల్గొన్నారు.

- టెస్టింగ్ ట్రాక్‌లో గందరగోళం
- పరీక్షలో ఫెయిలే అధికం
- కొన్ని సాంకేతిక సమస్యలు, కొన్ని అవగాహన లోపాలు..

డ్రైవింగ్ పరీక్ష తికమక..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం రవాణా శాఖలో కొత్తగా రూపొందించిన సైంటిఫిక్ టెస్టు డ్రైవింగ్ ట్రాక్‌లో తికమక పరిస్థితులు నెలకొన్నాయి. ఈ డ్రైవింగ్ పరీక్షకు హాజరయ్యే వారిలో ఫెయిల్ అయ్యేవారే అధికంగా ఉంటున్నారు. కొన్ని అవగాహన లోపాలు, కొంత సాంకేతిక సమస్యలు కలిపి డ్రైవింగ్ పరీక్ష ఒక పెద్ద సవాల్‌గా మారింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్తగా డ్రైవింగ్ టెస్టు ట్రాక్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మొట్టమొదటిసారి అనంతపురం నగరంలోని రవాణా శాఖ కేంద్రంలో ఏర్పాటైన ఈ ట్రాక్‌ను డిసెంబరు 19వ తేదీ నుంచి ప్రారంభించారు. అప్పటి నుంచి 31వ తేదీ వరకు జరిగిన డ్రైవింగ్ టెస్టులు, అందులో ఉత్తీర్ణులైన శాతం చూస్తే ఎక్కువ మంది ఫెయిల్ అయిన వారే ఉండటం గమనార్హం.

ఎల్‌ఎంవిలో 23 శాతమే ఉత్తీర్ణత

ఆధునీక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన టెస్టు ట్రాక్‌లో మలుపుల్లో సెన్సార్లు, వీడియో రికార్డింగ్ అన్నీ ఉంటాయి. ఎక్కడ తప్పు చేసినా సెన్సార్లు వెంటనే గుర్తిస్తాయి. అంతా ఆటోమెటిక్‌గా డ్రైవింగ్ టెస్టు జరుగుతుంది. గతంలో లాగా మోటర్ డ్రైవింగ్ ఇన్స్‌పెక్టరు పరీక్షించి ఆయన సంతృప్తి చెందితే పాసు చేసేవారు. పూర్తిగా వారి చేతుల్లో ఉండేది. కాని ఇప్పుడు ఆటోమెటిక్ టెస్టు ట్రాక్‌లో డ్రైవింగ్ చేసే వారు ఎక్కడ తప్పు చేసారన్నది అదే గుర్తించి, ఆయన బాగా చేసుకుంటే పాసు లేకపోతే ఫెయిల్ అని కంప్యూటర్ ద్వారానే చేస్తుంది. ఈ రకంగా చూస్తే ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యే వారి కంటే ఫెయిల్ అయిన వారే ఎక్కువగా ఉంటున్నారు. డిసెంబరు 19 నుంచి డిసెంబరు 31 వరకు జరిగిన డ్రైవింగ్ పరీక్షల వివరాలు చూస్తే ద్విచక్ర వాహనానికి లెసెన్స్ కోసం డ్రైవింగ్ పరీక్షకు హాజరైన వారు 196 మంది అయితే పాస్ అయిన వారు 147 మంది, ఫెయిల్ అయిన వారు 49 మంది. మొత్తంగా చూస్తే 75 శాతం పాస్ అయ్యారు. ఇక ఎల్ఎంవి (లైట్ మోటర్ వెహికల్) లైసెన్స్ కోసం 168 హాజరయితే మొత్తం 129 ఫెయిల్ అయ్యారు. కేవలం 39 మంది మాత్రమే పాస్ అయ్యారు. అంటే మొత్తంగా 23 శాతం మాత్రమే డ్రైవింగ్ పరీక్షల్లో పాసయ్యారు. ఇక హెవి లైసెన్సు కోసం 24 హాజరయితే తొమ్మిది మంది పాస్ అవగా 15 మంది ఫెయిల్ అయ్యారు. హెవీలో 37.5 శాతం పాస్ అయ్యారు. ఈ రకంగా నాలుగు చక్రాల వాహన డ్రైవింగ్ పరీక్షలో ఉత్తీర్ణులై డ్రైవింగ్ లెసెన్సు పొందటం పెద్ద సవాల్‌గా మారింది.

కొంత గందరగోళం ...కొంత సాంకేతిక సమస్యలు

కొత్త విధానం కావడంతో కొత్తగా డ్రైవింగ్ నేర్చుకున్న వారు టెస్టు ట్రాక్ మీద డ్రైవింగ్ చేసే సమయంలో కొంత వరకు గందరగోళ పడుతున్నారు. దీంతో ఎక్కడ ఏ చిన్న తప్పు చేసినా పరీక్షలో పాస్ కావడం కష్టమైపోతోంది. మరో సమస్య కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో సాంకేతిక సమస్యలు సైతం వెంటాడుతున్నాయి. కొన్ని చోట్ల సిగ్నల్స్ వద్ద జంపింగ్ అని వస్తోంది. సెన్సార్లలో కొన్ని చోట్ల సమస్యలుండటంతో ఆ తప్పులు డ్రైవింగ్‌లో పాల్గొనే వారిపైనే పడుతున్నాయన్న ఆరోపణలున్నాయి. ముందుగా ఈ సాంకేతిక పరిజ్ఞానం ప్రారంభించే సమయంలో చెప్పినట్టు రికార్డు వీడియోల్లో ఎక్కడ తప్పు చేయడం వలన పెయిల్ అయ్యారన్న వివరాలు ఏవీ వాట్స్‌ప్ మెసేజ్‌కు రావడం లేదు. అది వస్తే మొదట తప్పు చేసిన వారు తరువాత దాన్ని అధికమించేందుకు వీలుంటుంది. ఇది లేకపోవడంతో తప్పు ఎక్కడ చేసామన్నది డ్రైవింగ్‌లో పెయిల్ అయిన వారికి తెలియడం లేదు. ఈ సమస్యలను పరిష్కరించి, డ్రైవింగ్ లైసెన్సులు తీసుకునే విధానాన్ని సులభతరం చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

రాయదుర్గం ఉద్రిక్తం..!

- పాదయాత్రకు సిద్ధమైన కాలవ శ్రీనివాసులు
- అడ్డుకున్న పోలీసులు, గృహ నిర్బంధం
- పోలీసులపై టిడిపి శ్రేణుల ఆగ్రహం
- రాష్ట్రంలో అరాచక పాలన : కాలవ

గోడదూకి ఇంటి నుంచి బయటకు వస్తున్న కాలవ శ్రీనివాసులు

విలేకరులతో మాట్లాడుతున్న కాలవ

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం పట్టణం సోమవారం ఉదయం ఉద్రిక్తంగా మారింది. టిడిపి శ్రేణుల నిరసనలు, పోలీసుల అడ్డగింతతో సాయంత్రం వరకు పట్టణంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. రాయదుర్గం నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు చేస్తున్న ఇసుక, సహజ సంపద దోపిడీ అరికట్టాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు సోమవారం నాడు బొమ్మనహాళ్ మండలం ఉద్దేహల్ నుంచి తిమ్మాపురం హగరి నది వరకు పాదయాత్రకు సిద్ధం అయ్యారు. శాంతిభద్రతల నేపథ్యంలో పాదయాత్రకు అనుమతి లేదంటూ కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు తెలియజేశారు. అయితే కాలవ మాత్రం తాను పాదయాత్ర చేసి తీరుతానంటూ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం రాయదుర్గంలోని తన ఇంటి నుంచి పాదయాత్రకు సిద్ధం అయ్యారు. అప్పటికే పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్న పోలీసులు కాలవ శ్రీనివాసులను అడ్డుకుని గృహ నిర్బంధం చేశారు. పోలీసులను దాటుకుని వెళ్లేందుకు కాలవ శ్రీనివాసులు ప్రహరీ ఎక్కి కిందకు దూకి ముందుకెళ్లేందుకు ప్రయత్నించాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని కాలవను అడ్డుకున్నారు. బలవంతంగా ఆయన్ను ఇంట్లోకి తీసుకెళ్లారు. ఈ సమయంలో పోలీసులు, టిడిపి నాయకుల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు మాత్రం కాలవ శ్రీనివాసులతో పాటు, జెడ్పీ మాజీ ఛైర్మన్ పూల నాగరాజు మరికొందరు టిడిపి నాయకులను సాయంత్రం వరకు ఇంటి నుంచి బయటకు వెళ్లనివ్వకుండా గృహ నిర్బంధంలోనే ఉంచారు.

రాష్ట్రంలో అరాచక పాలన : కాలవ

ప్రజలను హక్కులను హరించేలా చీకటి జీవోలను తెచ్చి రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన సాగిస్తున్నారని కాలవ శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పాదయాత్రను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ టిడిపి నాయకులతో కలిసి రాయదుర్గం పట్టణంలోని నేతాజీ రోడ్డుపై బైఠాయించారు. అక్కడే విలేకర్లతో మాట్లాడారు. రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సాగిస్తున్న ఇసుక దందాతో వేలాదిమంది రైతులకు నష్టం జరుగుతోందని చెప్పారు. రైతుల సమస్యలను తెలియజేసేందుకు తాము పాదయాత్ర చేపడితే దానిని పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇసుకాసురుడు కాపు రామచంద్రారెడ్డిని కాపాడటానికి పోలీసులు తమపై జులూం ప్రదర్శించడం సిగ్గు చేటన్నారు. వైసీపీ నాయకులు వన్నూరుస్వామి, బోజరాజ్ నాయక్, ఈశ్వర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు చేస్తున్న అక్రమ ఇసుక దందాపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. ఇసుక తవ్వకాలతో తిమ్మలాపురంలో 860 వ్యవసాయ బోర్లు ఎండిపోతున్నాయని కొలగనహళ్లి, నాగలాపురం గ్రామాల రైతులు ఇటీవల కలెక్టర్, ఎస్పీ వద్దకు వెళ్లి మొరపెట్టుకున్నారన్నారు. అయినా ఈ దోపిడీని అధికారులు అరికట్టలేక ప్రేక్షక పాత్రకే పరిమితం అయ్యారన్నారు. ఇటీవల పోలీసులు అంతరాష్ట్ర మారణయుధాల ముఠాను పట్టుకున్నారని, అక్రమ మారణయుధాలు, దొంగ నోట్ల వ్యవహారంలో అసలు సూత్రధారి ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అనుచరుడు ఉన్నారన్నారు. ఆయన్ను పోలీసులు ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. అక్రమ మద్యం, ఇసుక, దొంగనోట్లు, జిలేటిన్ స్టిక్స్, మారణయుధాల అక్రమ రవాణా తదితర నేరాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని ఎందుకు పోలీసులు విచారించడం లేదని ప్రశ్నించారు. పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా అధికార పార్టీ అవినీతి, దోపిడీని తాను ప్రశ్నిస్తూనే ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు హనుమంత రెడ్డి, హనుమంతు, కౌన్సిలర్ ప్రశాంతి, జిల్లా ఉపాధ్యక్షుడు నాగళ్లి రాజు, జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం, జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షుడు వెంకటేశులు, తిప్పయ్య, మైనార్టీ అధ్యక్షుడు కడ్డిపూడి మహబూబ్ బాషా పాల్గొన్నారు.

రెండురోజులకు ఒకసారైనా తాగునీరు ఇవ్వండి

సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణ ప్రజలకు ప్రతిరోజూ తాగునీరు అందిస్తామని చెప్పిన అధికారులు వారం రోజులకు ఒకసారి ఇస్తున్నారని, రెండు రోజులకు ఒకసారైనా తాగునీరు అందించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమృత్ పథకం కింద ప్రజలకు ప్రతిరోజూ తాగునీరు అందిస్తామని ఇంటింటికీ కుళాయిలు వేశారన్నారు. సమయపాలన లేకుండా ఇష్టారాజ్యంగా నీరు వదలడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మేనేజర్ రంగనాథ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీనివాసులు, మారుతీ ప్రసాద్, జగ్గిలి రమేష్, కసాపురం రమేష్, నాయకులు తిమ్మప్ప, రామునాయక్, జ్యోతి, ఓబులేసు, వీరేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకీ, కెవిపిఎస్ నాయకులు మల్లీ, వీరాస్వామి, బుజ్జి, మంజు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

అవుట్ సోర్సింగ్ ఉద్యోగి మృతికి మేయర్ సంతాపం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం నగరపాలక సంస్థ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి కృష్ణమోహన్ స్వామి మృతి పట్ల నగర మేయర్ మొహమ్మద్ వసీం సోమవారం సంతాపం వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ విభాగంలో 20 ఏళ్లకు పైగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న కృష్ణమోహన్‌స్వామి ఆదివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మేయర్ వసీం, కమిషనర్ భాగ్యలక్ష్మి కృష్ణమోహన్ స్వామి పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నగరపాలక సంస్థ అభివృద్ధిలో కృష్ణమోహన్‌స్వామి చేసిన సేవలు మారువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిల్‌కుమార్ రెడ్డి, ఇషాక్, కమల్ భూషణ్, ఎస్ఈ నాగమోహన్, డీఈ లు నరసింహులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

11న ధర్నాను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-పుట్లూరు

అనంతపురం ఆర్డీవో కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం కడవకల్లు గ్రామంలోని బిసి కాలనీలో సిపిఎం నాయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమూర్తి మాట్లాడుతూ..పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అనంతపురం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టామని చెప్పారు. ఇల్లులేని పేదలు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి విటి.రామాంజినేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు.ఎస్.సూరి, రైతు సంఘం మండల కార్యదర్శి గుత్తా వెంకట చౌదరి, నాయకులు వి.వెంకటశేఖర్, టి.పెద్దయ్య, బి.భాస్కర్‌రెడ్డి, టి.రేణుకమ్మ, నాగపుల్లయ్య, ఎస్.పుల్లయ్య, నాగమునీంద్ర, పెద్ద రాజు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఆత్మకూరు మండలం వడిపల్లి గ్రామంలో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కలెక్షన్ సెంటర్ భవన నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని స్థానిక సర్పంచి, రెడ్స్ సంస్థ వారు సోమవారం పరిశీలించారు. ఈ కలెక్షన్ సెంటర్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చే రైతు సంఘాలకు 75 శాతం రాయితీ ఇస్తారని ఉద్యాన సహాయ సంచాలకులు నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సంఘం సభ్యులు, ఉద్యాన అధికారి రత్నకుమార్, రెడ్స్ ప్రతినిధి భానూజ పాల్గొన్నారు.

సిపిఎం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉరవకొండ

సిపిఎం ఆధ్వర్యంలో ముద్రించిన 2023 నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆ పార్టీ మండల కన్వీనర్ మధుసూదన్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో పోరాటాలు చేసిందని గుర్తుచేశారు. పేదల పక్షపాతిగా సిపిఎం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం జిల్లా అధ్యక్షులు కే.ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, నాయకులు సిద్ధప్ప, రవి, మురళి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

సంప్రదాయదుస్తులు, వేషధారణలో విద్యార్థులు

'శ్రీచైతన్య'లో సంక్రాంతి సంబరాలు

అనంతపురం : ఆదిమూర్తి నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో సంక్రాంతి సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎజిఎం సుబ్బారెడ్డి హాజరై విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శాంతా, డీన్ గంగధర్, ప్రైమరీ ఇన్‌ఛార్జి చంద్రకళ, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

బెలుగుప్ప : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు దిల్షాద్ బేగం, కేజీబీవీ ఎస్‌ఓ మంజుల చేతుల మీదుగా ఎపిటిఎఫ్ 2023 క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు హనుమంతు నాయక్, చిన్న బసయ్య, పివి ప్రసాదు, వెంకటసురేష్ స్వామి, శైలజ కిరణ్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

బింగి చిన్న మునెయ్య F/o బింగి శీనయ్య (విశ్రాంత రైల్వే ఉద్యోగి) ఇంటి నెంబర్ 10/225, కాపు వీధి, గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని 210 సర్వే నెంబర్‌లో ఉన్న మా 5 సెంట్ల స్థలానికి సబంధిచి ఒరిజినల్ డాక్యుమెంట్ 715/1991 (ఎస్.ఆర్.ఓ, గుత్తి) తీసుకొని అనంతపురం వెళ్ళడానికి బస్టాండ్‌లో ఉండగా స్థలం డాక్యుమెంట్ పోయినది.డాక్యుమెంటు లభించిన వారు 9963611369 కు సంప్రదించి అందజేయాలని కోరుతున్నాను.

In the court of the Ist Addl.Junior Civil Judge, Ananthapuramu
O.S.No:229/2021

Between:
C.Savitramma ...plaintiff
And
G.Adinarayana ...Defendant

Notice to Defendant

To
G.Adinarayana S/o G.Venkataiah, D.No:6-1-660, Kovvuru Nagar, Ananthapuramu Town.
Where as the above named Plaintiff filed a Suit for Recovery of Promissory note amount in this Court against you.you are here by wanted to appear in the Court in person by a Pleader duly Instructed on 22-02-2023 at 10:30 A.M to Show Cause against the Suit failing which the said Suit will be heard and determined as experte.
(By order of the court)
ADURI HANUMAPPA, Advocate, Anantapuramu. Cell:9441473911

In the court of the Prl.Junior Civil Judge, Ananthapuramu
O.S.No:888/2021

Between:
Kuppam Parthasarathi ...plaintiff
And
M. Ramakrishna Reddy ...Defendant

Notice to Defendant.

To
M.Ramakrishna Reddy S/o M.Narayana reddy, Employee, Resident of D.No:13-1-530, M.G.Colony, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమత్తం 19-01-2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఎ.జగన్, అడ్వకేటు,అనంతపురం

In the court of the IInd Addl.Junior Civil Judge, (Mobile Court) Ananthapuramu
O.S.No:1229/2019

Between:
E.Chinna Polanna ...plaintiff
And
J.Narayanamma (Died) by her L.Rs
J.Narayana Swamy and others ...Defendants

Notice to Defendant No:2 and 3

D2: Swarnalatha W/o Chandra D/o Late J.Narayanamma
D3: J.Indira W/o Murali D/o Late J.Narayanamma,
both are R/at D.No:28-1-465, Buddappa nagar, Opp:Rajendra Municipal High School, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమత్తం 06-02-2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
N.P.SREENIVASULU, K.JAGADEESWARA REDDY
Advocates, Anantapuramu

In the court of the Prl.Junior Civil Judge, Ananthapuramu
O.S.No:965/2022

Between:
V.K.Satheesh Kumar ...plaintiff
And
Sharabu Ramakrishnaiah ...Defendant

Notice to Defendant.

To
Sharabu Ramakrishnaiah S/o Late S.Veeraiah, Resident of D.No:19-4-311-19, Bhagya nagar, NTR Marg old Town, Ananthapuramu Town.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమత్తం 01-02-2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బండారు విశ్వనాథ్, అడ్వకేటు,
అనంతపురం సెల్:9441012298

In the court of the IIIrd Addl.Junior Civil Judge, Ananthapuramu
O.S.No:693/2022

Between:
M.Jayaprakash ...plaintiff
And
Sharabu Ramakrishnaiah ...Defendant

Notice to Defendant.

To
Sharabu Ramakrishnaiah S/o Late S.Veeraiah, Resident of D.No:19-4-311-19, Bhagya nagar, NTR Marg old Town, Ananthapuramu Town.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమత్తం 16-02-2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బండారు విశ్వనాథ్, అడ్వకేటు,
అనంతపురం సెల్:9441012298

అర్హులందరికీ సంక్షేమ పథకాల వర్తింపు

విప్ కాపు రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి -కణేకల్లు

దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆంధ్ర రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కణేకల్లు మండల కేంద్రంలోని మూడవ సచివాలయం పరిధిలో గడప గడకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జగనన్న సంకల్ప పాదయాత్ర జనవరి 9వ తేదీన ముగింపు దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి పేదవాడి బాధలు, కష్టాలను తెలుసుకోవాలని వైఎస్ జగన్ పాదయాత్ర చేపట్టారన్నారు. నిపుణులతో చర్చించి ప్రజల అవసరాల మేరకు నవరత్నాల మేనిఫెస్టోను తయారుచేయించారన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రతి ఏటా నవరత్నాలు అమలుచేస్తున్నామని గుర్తుచేశారు. వాలంటరీ, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన తదితర అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు వైసిపి ప్రభుత్వంపై ఎన్ని విమర్శలు చేస్తున్నా పేద ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పంతో సిఎం జగన్మోహన్ రెడ్డి ముందుకెళ్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి, ఎంపీటీసీ వన్నూరు సాబ్, వైసీపీ సీనియర్ నాయకుడు శీనా, ఖలందర్ మహబూబ్‌పీరా, వార్డు మెంబర్లు హనుమంతరావు, చిక్కన్న, కో-ఆప్షన్ మెంబర్ శర్మాస్, నాగరాజు, వేమన తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌కు నివాళి అర్పిస్తున్న కాపు రామచంద్రారెడ్డి

శింగనమల : జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర ముగిసి నేటికి నాలుగు సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా శింగనమల మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామ్‌రెడ్డి, వైసిపి యువ నాయకుడు ఆలూరు ఎర్రిస్వామిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పట్నం నగేష్, ఆలూరు పరంధామరెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి, సర్పంచి నాగమునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

సత్వర సేవలతోనే గుర్తింపు

మిఠాయిలు పంపిణీ చేస్తున్న గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

వినియోగదారులకు సత్వర సేవలందిస్తే గుర్తింపు లభిస్తుందని, ఆ దిశగా వారి విశ్వాసాన్ని చురగొనాలని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ (శ్రీదేవి ఎంటర్‌ప్రైజెస్) మేనేజర్ కృష్ణ సిబ్బందికి సూచించారు. సోమవారం ఇండేన్ ఆయిల్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద సోమవారం ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. వినియోగదారుల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన సేవలు అందించేలా సిబ్బంది పనిచేయాలన్నారు. వినియోగదారులకు అందించే సేవలకు గుర్తుగా ఇండియన్ ఆయిల్ వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తుందన్నారు. యాజమాన్యం, వినియోగదారులకు సిబ్బంది వారధి లాంటివారన్నారు. సంస్థ మనుగడ సిబ్బంది పనితీరుపై ఆధారపడి ఉంటుందన్నారు. వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా గ్యాస్ ఉపయోగం, నిర్వహణ పద్ధతులను తెలియజేసేలా రాయదుర్గం పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో సేఫ్టీ క్లినిక్కులు నిర్వహిస్తున్నామన్నారు. పట్టణంలోని ఓబులాచారి రోడ్డులో సోమవారం సేఫ్టీ క్లినిక్ నిర్వహించారు. అనంతరం వినియోగదారులకు సిబ్బంది మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ సిబ్బంది ప్రసాద్, ఆనంద్, మాబు, ఎహసాన్ అల్లా తదితరులు పాల్గొన్నారు.

మృతదేహాన్ని పూడ్చనివ్వకుండా అడ్డగింత

మృతుని బంధువులతో మాట్లాడుతున్న పోలీసులు

ప్రజాశక్తి-పుట్లూరు

'శ్మశాన స్థలం నాది.. దీనికి నాపేరున పట్టాకూడా ఉంది..ఇందులో మృదేహాలను పూడ్చొద్దు'.. అంటూ ఓ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించకుండా అడ్డుకున్న సంఘటన పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎల్లుట్ల గ్రామం రెవెన్యూ పరిధిలోని 301 ఎ సర్వే నెంబరులో గ్రామానికి చెందిన నారాయణస్వామికి పట్టా భూమి ఉంది. దాని పక్కనే 304 సర్వే నెంబరులో ప్రభుత్వ భూమి కూడా ఉంది. అందులోనే శ్మశానవాటిక ఉంది. గ్రామంలో ఎవరైనా మరణిస్తే అక్కడే అంత్యక్రియలు నిర్వహిస్తుంటారు. సోమవారం గ్రామానికి చెందిన తిమ్మయ్య అనే వ్యక్తి మరణించాడు. అంత్యక్రియలు నిర్వహించేందుకు మృతదేహాన్ని శ్మశానవాటికకు తీసుకెళ్లారు. అయితే గ్రామానికి చెందిన నారాయణస్వామి, ఆయన తమ్ముడు ఆదినారాయణ మృతదేహాన్ని పూడ్చనివ్వకుండా అడ్డుకున్నారు. ఇది మా స్థలమని..దీనికి మాపేరున పట్టా ఉందని ఘర్షణకు దిగారు. విషయం తెలుసుకున్న తహశీల్దారు సుమతి, సిఐ చిన్న పెద్దయ్య, ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. వారితో మాట్లాడి మృతదేహాన్ని పూడ్చే విధంగా చూడడంతో గొడవ సద్దుమణిగింది. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా రెవెన్యూ అధికారులు శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించాలని వినతి

ప్రజాశక్తి-ఉరవకొండ

తమకు ప్రాణహాని ఉంది రక్షణ కల్పించాలని విడపనకల్ మండలం సచివాలయాల ఉద్యోగులు స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడేకల్ గ్రామ పంచాయతీ ఎన్.తిమ్మాపురం గ్రామానికి చెందిన ఎర్రన్న గారి రామాంజనేయులు, పశువుల నాగరాజు, నగేష్ సచివాలయ ఉద్యోగులను రెండు నెలలుగా వేధిస్తున్నారన్నారు. వారి వేధింపులు భరించలేక విషయాన్ని తహశీల్దారు బ్రహ్మయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లామన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలూ లేకున్నా సచివాలయం వద్దకు తరచుగా వస్తూ సిబ్బందిని మానసిక క్షోభకు గురిచేస్తున్నారని వాపోయారు. మహిళా ఉద్యోగులను దుర్భాషలాడుతూ, పంచాయతీ సెక్రటరీ సోమయ్యను కులం పేరుతో దూషిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. వారి వేధింపులు భరించలేక ఉద్యోగులు క్షణికావేశంలో ఏమైనా చేసుకుంటే వారి కుటుంబాలు వీధినపడాల్సి వస్తుందన్నారు. ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వన్నప్ప, మండల పంచాయతీ సెక్రటరీల, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సచివాలయ సిబ్బంది

ప్రయివేటు నర్సింగ్ హోం వైద్యుల దోపిడీని అరికట్టండి

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

ప్రజాశక్తి-గుంతకల్లు

వైద్యం ముసుగులో పేద, మధ్యతరగతి ప్రజల నుంచి ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేటు నర్సింగ్ హోల వైద్యులను నియంత్రణ చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ జిల్లా కలెక్టరు కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలోని ప్రైవేటు నర్సింగ్ హోమ్ డాక్టర్లు తమ వద్దకు వచ్చిన పేషెంట్లకు అవసరం లేకున్నా వివిధ రకాల టెస్టులను చేయిస్తూ అధిక మందులను కొనుగోలు చేయిసూ నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా సిజేరియన్, గర్భసంచి ఆపరేషన్లకు రూ.70 వేల వరకు వసూలు చేస్తున్నారన్నారు. డయాగ్నస్టిక్ సెంటర్లలో కమిషన్లను మాట్లాడుకుని టెస్టులను రాస్తున్నారన్నారు. కొన్ని ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ ఆ పథకం కింద ఆపరేషన్లు చేయడం లేదన్నారు. యాక్సిడెంట్ అయి లైఫ్‌లైన్ హాస్పిటల్ డాక్టర్ జిలాన్ దగ్గర అడ్మిట్ అయితే ఒక దగ్గర విరిగిన దానికి మాత్రమే ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని మిగిలిన వాటికి వర్తించదని అందుకు అదనంగా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాడని పేర్కొన్నారు. కలెక్టరు స్పందించి వీటన్నింటిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, ఆపరేషన్లు జరిగే విధంగా చూడాలన్నారు. విద్యార్థిని షేక్ ముబినా బేగం మృతికి కారణమైన డాక్టర్ రామాంజనేయులను సస్పెండ్ చేయాలన్నారు. విద్యార్థిని కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులు శ్రీరాములు, అనంతపురం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సురేష్, నాయకులు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మహిళతో మాట్లాడుతున్న పోలీసులు

న్యాయం చేస్తారా..ఆత్మహత్య చేసుకోమంటారా.?

ప్రజాశక్తి-ఉరవకొండ

న్యాయం చేస్తారా.. లేకపోతే ఆత్మహత్య చేసుకోమంటారా అని ఓ మహిళ క్రిమిసంహారక మందు చేతపట్టుకుని ఉరవకొండ వైకెపి కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన చేపట్టింది. ఉరవకొండ పట్టణానికి చెందిన లక్ష్మీదేవి అనే మహిళ బాబా మహిళా పొదుపు సంఘంలో సభ్యురాలు. తనకు రావలసిన డబ్బు ఇవ్వడం లేదంటూ పేర్కొంది. తనకు అన్యాయం చేయాలని క్రిమిసంహారక మందు డబ్బా చేతపట్టుకొని కార్యాలయం ఎదుట బైఠాయించింది. తనకు న్యాయం చేయకపోతే పురుగుల మందు తాగుతానంటూ బెదిరించింది. గ్రూప్ యానిమేటర్ వహీదా తనకు అందాల్సిన సొమ్ము అందకుండా వేధిస్తోందంటూ ఆరోపించింది. తనకు రూ.లక్ష రావాల్సి ఉండగా కేవలం రూ.30 వేలు మాత్రమే అందజేసిందన్నారు. మిగతా సొమ్ము ఇవ్వడం లేదని చెపింది. తాను కూడా నెలనెలా సక్రమంగానే చెల్లిస్తానని తన డబ్బు తనకు ఇవ్వాల్సిందే అంటూ పట్టుబట్టింది. యానిమేటర్ వహిదా మాట్లాడుతూ లక్ష్మీదేవిని నాలుగు నెలల క్రితంమే గ్రూపులో చేర్చుకున్నామని చెప్పారు. రూ.10 లక్షలు రుణం మంజూరు అయిందన్నారు. అయితే పాత అప్పు రూ.7 లక్షలు పోగా రూ.3 లక్షలు మిగిలిందన్నారు. అందులో ఒక్కో సభ్యురాలికి రూ.30 వేలు వస్తుందన్నారు. అందులో ఆమెకు ఇప్పటికే రూ.20 వేలు ఇచ్చామని మరో 10 వేలు బ్యాంక్‌లో ఉన్నాయని చెప్పారు. వాటిని ఇస్తామని చెప్పినా వినకుండా ఆందోళన చేపట్టిందని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని లక్ష్మీదేవిని శాంతింపజేశారు. ఆమెను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చారు.

బాలోత్సవాన్ని జయప్రదం చేయండి

శింగనమల : అనంతపురం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఈనెల 27, 28, 29 తేదీలలో నిర్వహించే బాలోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తరిమెల గిరి పిలుపునిచ్చారు. శింగనమల మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో అనంత బాలోత్సవం ఆహ్వాన పత్రికలను పంపిణీ చేశారు. విద్యార్థులు బాలోత్సవం పోటీలలో పాల్గొని విజయవంత చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి తరిమెల గిరి, మండల అధ్యక్షులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు చేరిన 8,367 మెట్రిక్ టన్నుల ఎరువులు

అనంతపురం : అనంతపురం జిల్లాకు వివిధ కంపెనీలకు చెందిన 8,367 మెట్రిక్ టన్నుల ఎరువులు చేరినట్లు అనంతపురం వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు, రేక్ ఆఫీసర్ ఎం.వెంకటరాముడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో కోరమాండల్ యూరియా 2073 మెట్రిక్ టన్నులు, పారాదీప్ పాస్పేట్ లిమిటెడ్‌కు చెందిన 20.20.0.13 ఎరువులు 657 మెట్రిక్ టన్నులు, డిఎపి 724 మెట్రిక్ టన్ను లు, ఇండియా పొటాష్ లిమిటెడ్‌కు చెందిన రెడ్ పోటాష్ 1,114 మెట్రిక్ టన్నులు, 16.16.16 159 మెట్రిక్ టన్నులు, ఇఫ్‌కో డిఎపి 524 మెట్రిక్ టన్నులు, 20.20.0 13,503 మెట్రిక్ టన్నులు, 10.26.26 2613 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లాకు వచ్చాయి. వీటిని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు రైతు భరోసా కేంద్రాలకు, ప్రయివేటు ఎరువుల డీలర్లకు సరఫరా చేస్తామని వెల్లడించారు.

ఎస్సీల శ్మశానవాటికలకు స్థలం కేటాయించాలని ధర్నా

ఉరవకొండ : ఎస్సీల శ్మశానవాటికలకు స్థలాన్ని కేటాయించాలని దళిత గిరిజన హక్కుల సాధన సమితి అధ్యక్షులు మీనుగ గోపాల్ డిమాండ్ చేశారు. దళిత, గిరిజన హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఉరవకొండ తహశీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ కాలనీలకు శ్మశానవాటికలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతపురం జిల్లాలో దళితులకు శ్మశానవాటికలు లేక వంకలలో పూడ్చుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రతి గ్రామంలో దళితుల శ్మశానవాటికలకు స్థలాన్ని కేటాయించి, మౌలికసదుపాయాలు కల్పించాలని తొలగించాలని డిమాండ్ చేశారు.

జగనన్న లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

జగనన్న లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దారు మునివేలుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు ఏమాత్రం చాలడంలేదన్నారు. అది కేవలం ఇంటి పునాదికే సరిపోతోందన్నారు. ఇల్లులేని పేదలకు దరఖాస్తు చేసుకున్న 90 రోజులలో పట్టా ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని, ఇంటికి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. జగనన్న ఇళ్ల నిర్మాణ పనుల జాప్యంపై ఈనెల 11న అనంతపురం ఆర్డీవో కార్యాలయం ఎదుట జరగబోయే నిరసన కార్యక్రమాల్లో లబ్ధిదారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జగన్మోహన్‌రెడ్డి, నాగరాజు, బాల చౌడయ్య, ఉమా గౌడ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని నిరసన

పెద్దపడమల గ్రామం ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కెవిపిఎస్ నాయకులు నాగరాజు ఆధ్వర్యంలోన తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తహశీల్దారు మునివేలుకు వినతిపత్రం అందజేశారు. పెద్ద పడమల గ్రామంఎస్సీ కాలనీలో సత్యసాయి నీటి కొళాయి కనెక్షన్ ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు నాగరాజు, శ్రీరాములు, రమణ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న కెవిపిఎస్ నాయకులు

నేరాలు ఘోరాలు

తొండపాడులో ద్విచక్ర వాహనం చోరీ

ప్రజాశక్తి-గుత్తి

మండలంలోని తొండపాడు గ్రామంలో సోమవారం ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. గ్రామానికి చెందిన హరికేశవులు వ్యవసాయ పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంలో తన పొలం వద్దకు వెళ్లాడు. పొలం గట్టు పైన ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి వ్యవసాయ పనులు చేస్తుండగా ఇది గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసుకొని వెళ్లారు. ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ప్రయివేటు బస్సులో గుట్కా లభ్యం

ప్రజాశక్తి-బొమ్మనహాల్

బొమ్మనల్ మండలం గోనేహాల్ గ్రామం సమీపంలో సెబ్ పోలీసులు ప్రయివేటు బస్సులో సోమవారం తనిఖీలు నిర్వహించారు. కనేకల్ బళ్లారికి తిరిగే ప్రయివేటు బస్సు నుండి గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటక నుండి ఆంధ్రాకు గుట్కాలు తరలిస్తున్నట్లు సెబ్ అధికారులకు సమాచారం రావడంతో వారు తనిఖీలు నిర్వహించారు. రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరుకు చెందిన వ్యాపారి నుంచి గుట్కాప్యాకెట్లు స్వాధీనం చేస్తున్నారు. వాటిని బొమ్మనహాల్ పోలీసులకు అప్పగించారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

పెద్దపప్పూరు : ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పెద్దపప్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో గర్భిణులకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. 23 మంది గర్భిణులకు, 16 మంది హైరిస్క్ గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 9 మందిని స్కానింగ్ కోసం తాడిపత్రి ఉమాదేవి ఆస్పత్రికి రెఫర్ చేశారు. ఐరన్ మాత్రలు అందజేశారు. గర్భిణులు తీసుకోవాల్సిన ఆహారం, జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు

ఉరవకొండ : విడపనకల్ మండల పరిధిలోని కొట్టాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు హరినాథ్ రెడ్డి, శ్రీకాంత్‌బాబు ఆధ్వర్యంలో గర్భిణులకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులు సమీప ఆరోగ్య, అంగన్‌వాడీ కేంద్రాల్లో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి నెలా వైద్య పరీక్షలు చేసుకోవాలని, ఆసుపత్రిలోనే కాన్పు జరిగేలా ప్రసవ ప్రణాళిక చేసుకోవాలని, సకాలంలో టీకాలు వేసుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కాటి రంగప్ప మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో గర్భిణులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ తిరుపాలనాయక్, సూపర్‌వైజర్లు నాగశంకర్, పద్మకుమారి, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, శివరామక్రిష్ణ, ఫార్మసిస్ట్ దుర్గ, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

ఆత్మకూరు : పాఠశాలకు కావలసిన వస్తువులు, విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు, విద్యాసామగ్రి లాంటివి ముందస్తుగా ఎలా సమకూర్చుకోవాలి అన్న అంశాలపై ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. సోమవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో నిర్వహించిన సూక్ష్మ ప్రణాళిక శిక్షణ కార్యక్రమంలో ఎంఇఒ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. 2021-2022 విద్యా సంవత్సరాన్ని దష్టిలో ఉంచుకొని 2023-2024 ప్రణాళికను తయారు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన సూపర్‌వైజర్లు

ప్రజాశక్తి-నార్పల

నార్పల మండల పరిధిలోని బొందలవాడ సెక్టారు ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌గా మధుమాలిని, నాయనపల్లి సెక్టారు ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌గా ఉమాదేవి సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం వారు ఎంపీడీవో దివాకర్, తహశీల్దారు నారాయణస్వామి, ఇతర అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సెక్టార్ల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపడతామన్నారు. చిన్నారులకు, గర్భిణులకు పౌష్టికాహారం అందేలా కృషిచేస్తామని తెలిపారు. చర్యలు చేపడతామని తెలిపారు. పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సూపర్‌వైజర్లకు అభినందనలు తెలియజేశారు.

దుర్గంలో ఉచిత గుండె వైద్యశిబిరం

ప్రజాశక్తి-నార్పల

నార్పల మండలం సిద్ధరాచర్ల పంచాయతీ దుర్గం గ్రామంలోని ఆర్‌డిటి స్కూల్ ఆవరణంలో సర్పంచి సాకే రామాంజినేయులు ఆధ్వర్యంలో సోమవారం ఉచిత గుండె వైద్యశిబిరం నిర్వహించారు. అనంతపురం క్రిమ్స్ సవీరా ఆసుపత్రి వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి రామాంజనేయులు మాట్లాడుతూ.. గ్రామస్తులు గుండె జబ్బులు లేకుండా ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. అడిగిన వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించేందుకు వచ్చిన కిమ్స్ సవీరా ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరెడ్డి, కిమ్స్ సమీరా ఆస్పత్రి డాక్టర్లు రామ్‌కుమార్, శ్రీనివాసులు, మేనేజర్ ఆరిఫ్, వైద్య సిబ్బంది, వార్డు మెంబర్ కురవ ఉజ్జినప్ప, కురవ నారాయణస్వామి, పుల్లన్న, కిరణ్, నాగేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మోడల్ పేపర్లు వితరణ

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

కోడిపల్లి గొల్లలదొడ్డి ఎంపిపి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు సాయిరాం తన తల్లి మొదటి వర్ధంతి సందర్భంగా పదవ తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు అవసరమైన మోడల్ పేపర్లను సోమవారం అందజేశాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాగే నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు మోడల్ పేపర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలనీలో సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉరవకొండ మేజర్ పంచాయతీ పరిధిలోని 15వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వార్డు సభ్యుడు వసికేరి మల్లికార్జున సర్పంచి లలిత, ఉపసర్పంచి వన్నప్పకు వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారం గ్రామ పంచాయతీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 15వ వార్డులోని సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. వార్డులు సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, శానిటేషన్ పనులతో పాటు దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. వైద్య శిబిరాలను ఏర్పాటుచేయాలన్నారు. కాలనీలో వీధిలైట్లు వెలిగేలా చర్యలు చేపట్టారన్నారు. శివరామిరెడ్డి కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

వైఎస్ఆర్ బీమా సాయం అందజేత

బెలుగుప్ప : అనారోగ్యంతో మణించిన మండల కేంద్రానికి చెందిన అక్కిశెట్టి తిరుమలేశు కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం కింద తక్షణ సహాయంగా రూ.10 వేలు అందజేశారు. వైసిపి మండల కన్వీనర్ పాటిల్ శ్రీనివాసులు, సచివాలయం కన్వీనర్ కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి శివాజీరావు డబ్బును మృతుని భార్య అక్కుశెట్టి తులసికి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో సంక్షేమ, విద్యా సహాయకులు దేవేంద్ర, ఫీల్డ్‌అసిస్టెంట్ మహేష్ పాల్గొన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, KADAPA CIRCLE
"e-procurement tender notice"

Tenders are invited on eprocurement platform Tender Notice **NIT No. 99/SE/APEWIDC/KDP/2022-23, Dt. 09.01.2023** in various places in Satya Sai District.
NIT No. 99 downloading commencement on 11.01.2023 and closing date may be viewed in e-Procurement.gov.in.
For further details can be viewed at https://tender.apeprocurement.gov.in or contact Cell: 97047 01689.

Sd// N.Nageswara Rao
SUPERINTENDING ENGINEER, APEWIDC, KADAPA.